వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
సోమవారం, 28 ఆగస్టు, 2023

రగోతంపల్లి రామక్కపేట బిటి రోడ్డు పనులు ప్రారంభం

గుంతల రోడ్డుకు మోక్షం నెరవేరిన ఎన్నో సంవత్సరాల కల

దుబ్బాక (వాయిస్ టుడే)న్యూస్ ఆగస్టు 27. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి ప్రత్యేక కృషితో శరవేగంగా కొనసాగుతున్న రగోతంపల్లి రామక్కపేట దాంబర్ రోడ్డు పనులు హర్షం వ్యక్తం చేస్తున్న ఇరు గ్రామాల ప్రజలు దుబ్బాక మండల నియోజకవర్గ కేంద్రంలోని రఘుత్తంపల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారి సహకారంతో1, 6500000(ఒక కోటి 65 లక్షల రూపాయలతో) ఈరోజు రవత్తంపల్లి నుండి రామక్కపేట వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది ఇందులో సర్పంచ్ రెడ్డి దేవీ రెడ్డి అంబటి శివప్రసాద్ గౌడ్, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రంజిత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రాజిరెడ్డి ,కరుణాకర్ రెడ్డి, అక్క దేవి, రెడ్డి, భీమ్ రెడ్డి, గార్లు గ్రామ పెద్దలు తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మండల బీఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం ఆగస్టు 27:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని జగ్గారం గ్రామంలో ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన సుజాతకి రూ 18,000, స్వరూప రూ 20,000 లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో పని చేస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్ధి పొందలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కెసిఆర్ ఆదుకోవడం ఎంతో అనందం గా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపి రెడ్డి,జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, చిలక వెంకటరమయ్య, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులులంకెల రమేష్,కంసాని సత్యనారాయణ, ఎండి జాన్ సైయ్యద్, పేర్ల సహాదేవ్ తదితరలు పాల్గొన్నారు.

మాల మహానాడు బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

వర్గీకరణ జోలికొస్తే చంద్రబాబుకు పట్టిన గతే పట్టిస్తాం

కామారెడ్డి జిల్లా బ్యూరో , ఆగస్టు 27, (వాయిస్ టుడే) రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీల (షెడ్యూల్డ్ కులాల)వర్గీకరణకు వత్తాసుపలికే కాంగ్రెస్ పార్టీకి గతంలో చంద్రబాబుకు పట్టించిన గతే పడుతుందని మాల మహానాడు బోధన్ డివిజన్ అధ్యక్షులు మదస్తు శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం బోధన్ డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా స్పందించారు.రానున్న ఎన్నికల్లో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు భాజపా, కాంగ్రెస్ పార్టీలు కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణ బూటకాన్ని తెరమీదకు తేవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో టీ పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి మాట్లాడుతూ

ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణను నెత్తిన పెట్టుకొని మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.1999 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రభుత్వపరంగా ఆర్డినెన్స్ జారీ చేసి రాష్ట్రంలో ఉన్న మాలలకు విద్యా,ఉద్యోగ పరంగా తీరని అన్యాయం చేశారని నీరడి రవి గుర్తు చేశారు.ఈ అంశాన్ని సవాల్ చేస్తూ అప్పట్లో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు నాయకత్వంలో హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించడం జరిగిందని అన్నారు.ఆ తర్వాత ఎస్సీల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీలను వర్గీకరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం లేదని 2004 నవంబర్ 20న దేశ న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చిందని చెప్పుకొచ్చారు.ప్రస్తుతం వర్గీకరణ అంశాన్ని లేవనెత్తకపోతే తమ రాజకీయమనగడ లేదని భావించిన పార్టీలు న్యాయస్థానాల తీర్పులను ధిక్కరిస్తున్నాయని విమర్శించారు.కేంద్రంలో గత 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్,భాజపా పార్టీలు వర్గీకరణ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దళితుల జోలికొస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నీరడి రవి, మదాస్తు శ్రవణ్ కుమార్,మచ్చురి దేవేందర్, హెచ్చరించారు. ఆయన వెంట పెద్దలు సూర్యకాంత్ వాగ్మరే, నీ ఉన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీలు తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో మాలలు సంఘటితంగా ఆ పార్టీలను కనుమరుగు చేయక తప్పదని అన్నారు.ఆయన వెంట మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నిరడి రవి, బోధన్ డివిజన్ కన్వీనర్ మచ్చురి దేవేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు కారం స్వామి,సహాయక కార్యదర్శులు,సంజీవ్ హగ్మరే, దాసరి శ్యామ్,రాహుల్ సొన్ కాంబ్లే, అలోక్ చంద్, సిర్సే విఠల్, ఇందుర్ సాయిలు,డిస్కో సాయిలు, సలంపడ్ కృష్ణ, చరణ్, యాపారు సత్యనారాయణ, గౌతం, తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాలకు అభ్యున్నతికి కృషి

-మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ ఆగష్టు 27(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం ఉజ్వల పార్క్ సమీపంలోని నూతనంగా నిర్మించిన కురుమ సంఘం విద్యార్థి భవనాన్ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్ ను కురుమ సంఘం ప్రతినిధులు ఒగ్గుడోలుతో స్వాగతం పలికి, గొంగడితో సన్మానించారు. 2022-2023 సంవత్సరంలో ప్రతిభావంతులైన విద్యార్థులందరికీ ప్రజ్ఞ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం కుల సంఘాల భవనాలకు నిధుల వరద పారిస్తున్నదని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కుల సంఘ భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, సరిపడా నిధులు ఇవ్వకుండా దశలవారీగా ఇస్తామంటూ వెంట తిప్పుకోవడం, ముప్పు తిప్పలు పెట్టుకోవడం గత పాలకులకు నిత్యకృత్యంగా మారేదన్నారు. మిగులు నిధులున్నా భవనాలకు సరిపడా కేటాయించలేదని, దీంతో మెజార్టీ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్లు పునాదులకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మీస బీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరయ్య, లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కురుమ మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రె పావని, యువజన సంఘం అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు27(వాయిస్ టుడే) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు కోసం నిర్వహిస్తున్న ఉచిత సంచార వాహన వైద్య సేవలను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ ప్రారంభించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, వృద్ధులకు భారత ప్రభుత్వ సహకారంతో ఇంటివద్దనే సేవలందించేందుకు సంచార వాహనం ఏర్పాటు చేయాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సంచార వాహన వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ కావెటి రాజ గోపాల్ అన్నారు.ఈ సంచార వాహనం ద్వారా వయో వృద్ధులకు బిపి., షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని అన్నారు. డాక్టర్లు శ్రీజ, సిందూజ లు వృద్ధులకు బి.పి., షుగర్, ఇతర వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ కావేటి రాజగోపాల్, సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, సభ్యులు డివియస్ మూర్తి, డాక్టర్ శ్రీరామ్, అజీజ్, , సూపర్ వైజర్ వెంకట్ రెడ్డి, ఏయన్ యం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ ఆగస్టు 27, బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ నిర్వహిస్తున్నటువంటి విధాన సభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ గా సోలాపూర్ శాసనసభ్యులు శ్రీ సుభాష్ చంద్ర దేశముక్ గారు విచ్చేసినారు వారు మాట్లాడుతూ గత పది రోజులుగా దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలు పోలింగ్ బూత్ స్థాయి ఆపై సాయి నాయకులతో పార్టీ అభివృద్ధి పార్టీ రాష్ట్రంలో ఏ విధంగా అభివృద్ధిలో తీసుకురావాలి అనే అంశాలతో కార్యకర్తలు కలుస్తూ వాళ్ళ అభిప్రాయాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా వారు గత పది రోజులుగా జరిగినటువంటి పర్యటన లో బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు గారి పనితీరు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు అవకాశాల పట్ల ప్రజల అభిప్రాయాన్ని కూడా సేకరించి జరిగింది ఈ నివేదికను వారు జాతీయ పార్టీ మాయకత్వానికి అందజేశారు ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ దుబ్బాకలో మరోసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

ఆగస్టు 30 లోగా బీసీ డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ.స్రవంతి

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 27(వాయిస్ టుడే) ఆగస్టు 30లోగా బీసీ డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ. స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలను పెద్దపెల్లి జిల్లాలోప్రారంభించడం జరిగిందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో బీఏ (ఆర్థిక, రాజకీయ శాస్త్రం, చరిత్ర) , బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ (గణితం, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్), బీఎస్సి (బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ) కోర్సులలో ప్రవేశం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. బిసి గురుకుల కళాశాలలో ప్రవేశం కొరకు ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మని, గురుకుల కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలు ఉచితంగా అందించడం జరుగుతుందని, ఆసక్తి గలవారు ఆగస్టు 30లోగా ప్రవేశం కొరకు ఇ.నం. 6-20/ఎఫ్1, ఎఫ్2, శాస్త్రి నగర్, సుల్తానాబాద్ లో గల కళాశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నంబర్ 9959383509 నందు సంప్రదించాలని ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న కాచాపూర్ గ్రామస్తులు

గర్భిణి స్త్రీకి రక్తదానం చేసిన కాచాపూర్ యువకుడు

జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివ కుమార్, ముదాం శ్రీధర్ పటేల్

కామారెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 27, (వాయిస్ టుడే): కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రియా గర్భిణి మహిళకు అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన భూమని నర్సింలు గారి సహకారంతో వారికి కావలసిన ఏబీ పాసిటివ్(%్ా=దీజ%) రక్తం సకాలంలో అందచేయడం జరిగింది. ఒక్క ఫోన్ చేయగానే స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చినందుకు నర్సింలు ను మరియు కాచాపూర్ గ్రామ యువకులను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు సతీష్, నవీన్, KBS బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

- అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య

కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 27, (వాయిస్ టుడే) ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలనీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమాఖ్య నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వరంగ శాఖలలో, సంస్థలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం న్యాయం చేయలని జిల్లా అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య ఆదివారము జిల్లా కేంద్రంలోని రోటరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలలో సంస్థలలో పనిచేస్తున్న సుమారు 500 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు అలావుద్దీన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నీళ్ళు, నిధులు, నియామకాలు ఇతర సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో ఇప్పటికి మా వంతు కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు.కోరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలు పణంగా పెట్టి, మా కుటుంబాలకి దూరంగా ఉంటూ, డేటా ఎంట్రీ పనులను అందించామని అన్నారు. చాలిచాలని జీతాలతో ప్రభుత్వ పక్షాన ప్రజలకు సేవలను అందించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం మాత్రము ఇప్పటివరకు గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ఇంకా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అన్ని ప్రభుత్వ రంగాలలో, శాఖలలో, కార్యాలయాలలో

సాంక్షన్ పోస్ట్, ఇతర డిపార్టుమెంటు గ్రాంట్ ల ద్వారా పనిచేస్తూనే ఉన్నారని అన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత లేదు, ప్రతి సంవత్సరం ఇంక్రీమేంట్, చాలిచాలని జీతం, ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం అలాగే మాకు, మా పైనే ఆధారపడి ఉన్న కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న ఎందరో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను బలి తీసుకుంటున్న ఏజెన్సి వ్యవస్థని తక్షణమే రద్దు రద్దు చేయాలని కోరారు. ఉద్యోగులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించకుండా, పిఎఫ్, ఇఎస్ఐ వంటివి ఉద్యోగి ఖాతాలోజమచేయకుండా ఉద్యోగులని వేదిస్తూ, తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఈ ఏజెన్సి వ్యవస్థని పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు అందించాలని అన్నారు.ఉద్యోగుల న్యాయపరమైన కోరికలు 1. ఔట్ సోర్సింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తూ, కాంట్రాక్ట్ వ్యవస్థ, కార్పోరేషన్ వ్యవస్థలో విలీనం చేసి, పే-స్కేల్ హెచ్ ఆర్ పాలసి తక్షణమే ప్రకటించాలి. 2. సాంక్షన్ పోస్ట్, డిపార్టుమెంటులలో అడ్మినిస్ట్రేషన్ ఎక్స్టెన్ డిచర్ గ్రాంట్, యం.పి., ఎమ్మల్యేల గ్రాంట్, మునిసిపల్ గ్రాంట్, జిపి గ్రాంట్, ఇతర గ్రాంట్ ల ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులందరికి గుర్తించి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలి. 3. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డు లు, ప్రతి సంవత్సరం ఇంక్రీమేంట్ కల్పించాలి. 4.రాష్ట్రంలో ఇప్పటివరకు మరణించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ, వారి కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు అరుణ్, మహమ్మద్, అల్లావుద్దీన్, అనిల్ ,రాజేందర్ , రాజేశ్వర్, బాబు, అనసూయ, పద్మ, గంగాధర్, మహేష్, లక్ష్మణ్, రఘు, ఇర్ఫాన్, రాజు, శ్రావణ్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.